

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 02 జూలై 2023 పేజీలు : 04


# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం



ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్, కలెక్టర్ ఇతర అధికారులు

**కళ్యాణదుర్గం టౌన్, జులై 1 ప్రభాతవార్త**

దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 8న కళ్యాణదుర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరై పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున ముఖ్యమంత్రి పర్యటనను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్, ఎమ్మెల్యే తలశీల రఘురాం, జిల్లా కలెక్టర్ యం.గౌతమి, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, సబ్ కలెక్టర్ నిశాంత్‌రెడ్డి, కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు తదితరులతో కలిసి మంత్రి శనివారం మధ్యాహ్నం నుంచి కళ్యాణదుర్గంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి సభ వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కార్యక్రమాలు విజయవంతం చేయుటకు అన్ని శాఖ అధికారులు సమన్వయంతో సమిష్టి బాధ్యతగా పని చేయాలని, ఎలాంటి లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పోలీసు శాఖ ద్వారా అవసరమైన అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. సభా స్థలం, హెలీప్యాడ్ ఏర్పాటు, బారికేట్స్, ప్రోటోకాల్, ట్రాఫిక్, పార్కింగ్, బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ ఉమామహేశ్వరమ్మ, ఎస్ఈఆర్ అండ్ బి ఓబుల్‌రెడ్డి, ఎస్ఈ పంచాయితీరాజ్ భాగ్యరాజ్, ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఏ నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఎస్ఈ ఏపి ఎస్పీడిసిఎల్ సురేంద్ర, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దందా ఖానాలు..!




❖ ఇరుకు గదుల్లో ఆసుపత్రుల ఏర్పాటు
❖ ప్రసవాలకు భారీగా డబ్బులు వసూలు
❖ అరకొర సదుపాయాలతో శస్త్ర చికిత్సలు

**తాడిపత్రి,జులై 1,ప్రభాతవార్త**

ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధిస్తున్నా ప్రయివేటు ఆసుపత్రులు వాటిని ఏ మాత్రం పాటించడం లేదు. ఇరుకు గదుల్లో ఆసుపత్రులను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజల భయాన్ని ఆసరగా చేసుకొని చికిత్సలు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తాడిపత్రి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి మృత్యువాతపడుతున్న వారిలో నిరుపేదలే ఎక్కువగా ఉండటం గమనార్హం. సరైన వసతులు ఉండవు,క్వాలిఫైడ్ వైద్యులుండరు, ఆధునిక వసతులున్న ఆపరేషన్ థియేటర్లు కనిపించవు.కానీ ప్రజలు కూడా అటువంటి ఆసుపత్రులకే వెళ్లడం గమనార్హం. దీనికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో గ్రామీణ ప్రజలకు 24 గంటల వైద్య సేవలు అందుబాటులో లేకపోవడమే ప్రధాన కారణమని చెప్పవచ్చు.

**:భారీ మొత్తం వసూలు..!**

ప్రయివేటు ఆసుపత్రుల వైద్యులు ఒక ప్రసవానికి రూ. 30 వేల నుంచి రూ. 40 వేల వరకు వసూలు చేస్తుంటారు. ఇక కొందరు ఆర్ఎంపీ వైద్యులయితే పురుగుల మందుతాగిన ఆత్మహత్యాయత్నం కేసులొస్తే రూ. 15 వేలు నుంచి రూ. 20 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇంత మొత్తం బాధితుల నుంచి లాగుతున్నా ప్రాణాలకు హామీలేదని బాధితుల బంధువుల నుంచి తెల్లకాగితం మీద హామీ సంతకం తీసుకొని అర్హతకు మించి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.అంత మొత్తం రావడంతో వారు ఎక్కువగా ఆశపడుతున్నారు. మెడికల్ షాపుల ద్వారా 10 నుంచి 15 శాతం కమిషన్ లాగుతూ ప్రయివేటు వైద్యులు రోగుల నెత్తిన అదనపు భారం మోపుతున్నారు. అంతే గాకుండా విశాలమైన గదులున్న నర్సింగ్‌హోమ్‌లలో అబార్షన్‌లు చేయాలంటే కూడా జిల్లా స్థాయి అధికారి అనుమతి ఉండాలి. అలాంటిది యాడికి, రాయలచెరువులాంటి గ్రామీణ ప్రాంత క్లినిక్‌లలో కూడా అబార్షన్‌లు,ఆపరేషన్లు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

**వారిది అవసరం..వీరిది అవకాశం..!**

రోగులకు అత్యవసర వైద్యం తప్పని సరి అని గ్రహించిన కొందరు ప్రయివేటు వైద్యులు దాన్ని తమకు అవకాశంగా మలచుకొని రోగులను పీడిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్యం చేరువగా లేకపోవడంతో ఇంకా చాలా మంది ప్రయివేటు వైద్యులనే ఆశ్రయిస్తున్నారు. అత్యవసర వేళల్లో వచ్చే రోగుల నుంచి ప్రయివేటు వైద్యులు వేలకు వేలు గుంజుతున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లలేక, అక్కడి మరింత ఖరీదైన వైద్యం చేయించుకోలేక స్థానిక వైద్యులనే ఆశ్రయిస్తున్న రోగులతో బేరసారాలు ఆడుతున్నారు. తాడిపత్రి, అనంతపురం, కర్నూలు వంటి నగరాల్లోని ప్రయివేటు ఆసుపత్రులకు సిఫార్సు చేస్తూ కొందరు ఆర్ఎంపీ వైద్యులు వాటికి ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా ఎటుచూసినా సామాన్యులే వైద్యం పేరుతో దోపిడీకి గురవుతున్నారు. సరైన గాలి వెలుతురు లేని చిన్న చిన్న గదుల్లో ఆర్ఎంపీ వైద్యులు సెలైన్ బాటిళ్లు ఎక్కిస్తూ తాహతుకు మించి వైద్యమందిస్తున్నారు. వీటిని పర్యవేక్షించే వైద్యాధికారులే ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ప్రయివేటు వైద్యులు ఆడిందే ఆట పాడిందే పాటగా చలామణి అవుతోంది.

ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు ప్రయివేటు ఆసుపత్రులు, క్లినిక్‌లను పరిశీలించి నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకునేలా ఉండాలని, అలాగైనా దందాకు పాల్పడుతున్న కొందరు ప్రయివేటు, ఆర్ఎంపీ వైద్యుల ఆగడాలు అరికట్టగలుగుతారని ప్రజలు భావిస్తున్నారు.

## అర్హులందరికీ మంచి చేసేందుకు
# జగనన్న సురక్ష కార్యక్రమం

**- నాటి టిడిపి పాలనలో అభివృద్ధి ఎందుకు చేయలేదో ప్రజలకు వివరించాలి**

**- మేము చేసిన అభివృద్ధిపై ప్రజలు ఆదరించాలి - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, జులై 1 ప్రభాతవార్త**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి ప్రతి ఒక్కరికీ మంచి చేయాలన్న ఆలోచనతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో జగనన్న సురక్ష క్యాంపులలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా క్యాంపులలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్దిదారులకు పలు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైసీపీ నాలుగేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలే గుర్తించాలని సూచించారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న టీడీపీ ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టలేదని, తిరిగి తాము అధికారంలోకి వస్తే అవి చేస్తాం.. ఇవి చేస్తాం.. అని హామీలు ఇస్తున్నారని, ఐదేళ్ల పాలనలో ఆ పనులు ఎందుకు చేయలేక పోయారో చెప్పాలన్నారు. గతంలో సంక్షేమ పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీ సభ్యులకు డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే వచ్చేవని విమర్శించారు. నేడు అందుకు భిన్నంగా అర్హత ప్రామాణికంగా లంచాలకు తావు లేకుండా లబ్దిదారుల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. తమ అనుకూల మీడియాను అడ్డుపెట్టుకుని ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. టీడీపీ కుట్రలను ప్రజలే సమర్థవంతంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీనేతలు చేపడుతున్న బస్సు యాత్రపై ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. టీడీపీ నేతలు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎమ్మెల్యే అనంత స్పష్టం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కం రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు చింతా సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మన్న, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళ, కమిషనర్ రమణారెడ్డి, కార్పోరేటర్లు గూడూరు మల్లికార్జున, సైఫుల్లా బేగ్, ముంతాజ్ బేగం, అబూ సాలెహా, నాగ వినుత, లాలూ, అనిల్‌కుమార్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ రక్ష ఈ సురక్ష

**- కలెక్టర్ అరుణబాబు**

**- సమస్యల పరిష్కార వేదిక ఈ సురక్ష కార్యక్రమం - సబ్ కలెక్టర్ కార్తి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

**అగళి, జులై 1 ప్రభాతవార్త**

ప్రజలందరికీ రక్ష జగనన సురక్ష కార్యక్రమం అని కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. కోడిపల్లి గ్రామంలోజరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కలెక్టర్‌తోపాటు సబ్ కలెక్టర్ కార్తిక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక ఈ జగనన్న సురక్ష వేదిక అన్నారు. కొన్ని వందల సమస్యలను సచివాలయాల ద్వారా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారం రోజులుగా వాలెంటీర్లు ఇంటింటికీ వెళ్లి రేషన్‌కార్డులో చేరికలు, తీసివేతలు, ఫోన్ ఆధార్ లింక్, ఫోన్ బ్యాంకు ఖాతాల అనుసంధానం, క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లు, ఇలాంటివి వందలాదివి అందించారని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ కార్యక్రమాలు అర్హులై అందని వారికి ఆ సమస్యలను తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. రోడ్లు, కమ్యునిటీ భవనాలు, డ్రైనేజీలు ఇలాంటి వాటికి డబ్బులు అవసరమని కానీ సచివాలయాల ద్వారా అందే సేవలకు డబ్బులు అవసరం లేదన్నారు. ప్రతి సోమవారం తహశీల్దారు కార్యాలయంతోపాటు సబ్ కలెక్టర్, కలెక్టర్ కార్యాలయాల్లో స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలు తమ గ్రీవెన్స్‌ను అక్కడ తెలియపరచవచ్చున్నారు. ప్రభుత్వం నుంచి అందే సహాయం అర్హులై అందని వారికి ఈ జగనన్న సురక్ష పథకం ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇసుక గురించి ప్రజలు తమకు రీచ్‌లు లేవని ఇసుక సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సాంకేతిక సమస్యలు ఉన్నాయని, మైన్స్ అండ్ జియాలజీ వారు అంతా కూర్చుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వీరి వెంట ట్రైనీ కలెక్టర్లు ఇద్దరు, డిఆర్‌డిఓ శివారెడ్డి, ఎంపిడిఓ నరేంద్రకుమార్, తహశీల్దారు జమావుల్లాఖాన్, ఎంపిపి రేణుకా కామరాజు, డా.శివానంద, పంచాయితీ కార్యదర్శిలు, వేణు, మంజుళ, ఆర్ఐ గుర్రన్న, డిప్యూటీ తహశీల్దారు సుబ్బారావు, ఏఓ శేఖర్ నాయక్, ఎస్ఐ లావణ్య, నాయకులు శివన్న, సతీష్‌కుమార్, కామరాజు, గాయత్రి హేమంత్, తదితరులు హాజరయ్యారు.

**ఆ డివిజన్ పరిధిలోని**
# ఎస్సీ హాస్టల్స్ పర్యవేక్షణ గాలికి...!



కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవో ఆఫీసు

❖ మెటర్నిటీ లీవ్‌లో నూతన ఏఎస్‌డబ్ల్యూవో
❖ నెల రోజులుగా ఎవ్వరికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించని వైనం
❖ చార్జ్ ఇవ్వకుండా వెళ్లిన బదిలీ అయిన ఏఎస్‌డబ్ల్యూవో
❖ సోషల్ వేల్ఫేర్ ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణం

**అనంతపురం న్యూటౌన్, జూలై 1 ప్రభాతవార్త**

ఒక ఉద్యోగి లేదా అధికారి సెలవుపై వెళ్ళితే వెంటనే పక్క వారికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగిస్తారు. కానీ ఓ శాఖలోని డివిజన్ అధికారి సెలవుపై వెళ్ళితే నెల రోజులకు పైగా ఎవ్వరికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించకుండా హాస్టల్స్ పర్యవేక్షణను గాలికి వదిలేశారు.

అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం ఏఎస్‌డబ్ల్యూవో పరిధిలో దాదాపు 10 ఎస్సీ హాస్టల్స్ ఉంటాయి. ఈ హాస్టల్స్‌లో మెనూ అమలు చేస్తున్నారా? లేదా?, వార్డెన్లు, వర్కర్లు డ్యూటీకి టైంకి వస్తున్నారా? లేదా? అని నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఏఎస్‌డబ్ల్యూవోదే. కానీ ఇక్కడ ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న నరసింహారావును జూన్ 1న హిందూపురంకు బదిలీ చేశారు. అక్కడ ఏఎస్‌డబ్ల్యూవోగా పనిచేస్తున్న హైపాను కళ్యాణదుర్గంకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన ఏఎస్‌డబ్ల్యూవో ఈ ఎడాది జనవరి 17 నుండి జూలై 17 వరకు ఆరు నెలల పాటు మెటర్నిటీ లీవులో వెళ్ళారు. అయితే ఇక్కడ పనిచేస్తూ బదిలీవపై వెళ్ళిన ఏఎస్‌డబ్ల్యూవో ఎవ్వరికి బాధ్యతలు అప్పగించకుండానే బదిలీ స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. అక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే కళ్యాణదుర్గం నూతన ఏఎస్‌డబ్ల్యూవో లీవులో ఉన్నారు కాబట్టి పక్క డివిజన్ ఏఎస్‌డబ్ల్యూవోకు ఇన్‌చార్జ్ బాధ్యతలనే వెంటనే అప్పగించాల్సిన బాధ్యత ఆ శాఖ ఉన్నతాధికారులపై వుంది. కానీ జూన్ 1 నుంచి 30వ తేదీ వరకు ఎవ్వరికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించలేదు. దీంతో ఆ డివిజన్ పరిధిలోని పది హాస్టల్స్ పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేయడం జరిగింది. దీనిని బట్టి చూస్తే ఎస్సీ విద్యార్థులపై ఉన్నతాధికారులు ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు.

**పక్కన ఏఎస్‌డబ్ల్యూవోకు కాదని మరొకరికి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు :**

ఒక ఏఎస్‌డబ్ల్యూవో సెలవుపై వెళ్ళితే ఇన్‌చార్జ్ బాధ్యతలను పక్క డివిజన్ ఏఎస్‌డబ్ల్యూవోకు బాధ్యతలు అప్పగించాలని నిబంధన వుంది. కానీ ఆ నిబంధనను ఆ శాఖ ఉన్నతాధికారులు అమలు చేయడం లేదు. జిల్లా కార్యాలయం ఉద్యోగులు నిబంధనల ప్రకారంగానే ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవోకు కళ్యాణదుర్గం ఇన్‌ఛార్జ్ ఏఎస్‌డబ్ల్యూవో బాధ్యతలను అప్పగించడానికి ఫైల్‌ను అప్పటి డీడీ విశ్వమోహన్‌రెడ్డి వద్దకు తీసుకెళ్ళగా...డీడీ ఉరవకొండ ఏఎస్‌డబ్ల్యూవో పేరు వద్దని, అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవో పేరు మార్చుకొని ఫైల్‌ను తీసుకురావాలని చెప్పడంతో ఉద్యోగులు ఆ విధంగానే ఫైల్‌ను రెడీ చేసి డీడీ ద్వారా డైరెక్టరేట్‌కు పంపించారు. అప్పుడు ఆ డీడీ శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళ్ళారు. నూతన జేడీగా మధుసూధన్‌రావు వచ్చారు. ఈ విషయం అంతా నూతన జేడీకి ఏమీ తెలియదు. అయితే ఆ ఫైట్ డైరెక్టరేట్‌లో అప్రూవల్ అయి జిల్లాకు రావడానికి దాదాపు నెల రోజులు అయింది. అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవోకి కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ (ఎఫ్ఏసీ) బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను శనివారం అందజేశారు. ఆ డివిజన్‌ను చూసుకోవాలని అంతకముందు కూడా ఈయనకే ఓవరాల్‌గా అధికారులు చెప్పినప్పటికీ ఆయన ఒక్క రోజు ఆ డివిజన్ వైపు కన్నెతి చూడకపోవడం గమనార్హం. తాజాగా ఈయనకే ఆ డివిజన్ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. అయితే ఆయన ఆ డివిజన్ పరిధిలో వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న హాస్టల్స్‌కు ఎప్పుడు వెళ్ళి పర్యవేక్షణ చేస్తారో అన్నది ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించిన అధికారులకే తెలియాలి. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి ఆ శాఖ జేడీకి ఫోన్ చేయగా....నేను రాకముందు ఆ ఇన్‌చార్జ్ ఫైల్ వెళ్లిందని, ఇక నుంచి నిబంధనల ప్రకారంగానే ప్రతి ఫైలు వెలుతుందని వివరణ ఇచ్చారు.

# జగనన్న మనందరినీ రక్షించుకుంటున్నారు

❖ ప్రజలకు మంచి చేసే విషయంలో పోటీ పడాలి
❖ జగనన్న సురక్ష కార్యక్రమంలోరాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి
❖ పలువురికి వివిధ సర్టిఫికెట్లను, ఇళ్లపట్టాలను అందించిన ఎమ్మెల్యే



సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

**చెన్నేకొత్తపల్లి, జులై 1 ప్రభాతవార్త**

వివిధ సంక్షేమ పథకాల ద్వారా జగనన్న మనందరినీ రక్షించుకుంటున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి అన్నారు. గజనన్న సురక్ష కార్యక్రమంలోభాగంగా శనివారం చెన్నేకొత్తపల్లి మండలంలోని కనుముక్కల గ్రామంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్షలో భాగంగా కనుముక్కల, గ్రామ పంచాయితీ పరిధిలోని దరఖాస్తు చేసుకున్న వారికి ఆదాయం, కులం, ఫ్యామిలీ మెంబర్, మ్యారేజ్, స్లిట్టింగ్, మెంబర్ అడిషన్, ఆధార్, ఎడ్యుకేషన్‌సర్టిఫికెట్లు, కనుముక్కలలో 247 పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కుటుంబాన్ని అనేక సంక్షేమ పథకాల ద్వారా, తన సొంత కుటుంబంలా జగనన్న, ప్రజలను కాపాడుకుంటూ వస్తున్నాడని అన్నారు. 2009 డీలిమిటేషన్ వల్ల అక్కడికి వచ్చారు. 2026లో మళ్లీ డీలిమిటేషన్

మిగతా 3లో..

# మగ్గాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఎంపి



చేనేతలకు పరికరాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే,ఎంపి

**పుట్టపర్తిటౌన్, జులై 01, ప్రభాతవార్త**

చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో చేనేతలకు 115 మందికి చేనేత మగ్గాల పరికరాలు పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్‌లు పంపిణీ చేశారు. శనివారం పట్టణంలోని దీనజనోద్ధరణ సముదాయంలో వీటిని పంపిణీ చేశారు. పుట్టపర్తి క్లష్టర్‌లోని చేనేతలకు జాతీయ చేనేత జౌళి శాఖ అభివృద్ధి పథకం క్రింద 212 మందికి చేనేత మగ్గాల పరికరాలను, జాకార్ట్‌అప్‌టింగ్ మోటార్లు, 240 హుక్స్ జకార్టులు, రాట్నం, మగ్గంకు సంబంధిత పరికరాలు పంపిణీ చేశారు. ఇందులో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, చేనేత, జౌళి శాఖ అధికారి రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపిలు మాట్లాడుతూ, 90 శాతం సబ్సిడీతో తీసుకున్న ఈ పరికరాలను చేనేతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వృత్తిలో చేనేతలు నైపుణ్యం పెంపొందించుకొని వస్త్రాల తయారీలో రాణించాలన్నారు. జిల్లా అధికారి రమేష్ మాట్లాడుతూ, 55 వేలు విలువచేసే పరికరాలు 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నామన్నారు. ఇప్పటికే చేనేతలకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష

### - డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య



మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య

శెట్టూరు, జులై 1 ప్రభాత వార్త : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతోనే నేటి నుంచి గ్రామ వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని మండల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య తెలిపారు. శనివారం మండల పరిధిలో పెరుగుపాళెం గ్రామ సచివాలయం వద్ద జగనన్నసురక్షకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏర్పాటుచేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ.. అర్హత ఉన్నాకూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి ఈ సురక్ష క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారని వారు తెలిపారు. సమస్యల పరిష్కారానికి జులై 25వ తేది వరకు రెండు బృందాలుగా ఈ క్యాంపులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఆదాయం,కులం,పుట్టినతేది ధృవ పత్రాలు, కొత్త రేషన్‌కార్డులు, సీసీఆర్సి కార్డులు, ఆధార్‌కు బ్యాంకు లింకేజీ, ఆధార్‌కార్డుల్లో మార్పులు వంటి సేవలు అందిస్తారన్నారు. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధిఅందనివారుంటే వారిని వాలెంటీర్లుగుర్తించి సమస్య పరిష్కారానికి కావాల్సిన పత్రాలు సేకరిస్తారని, ఈ దరఖాస్తులను సచివాలయానికి తీసుకెళ్లి వాటిని అక్కడ సమర్పించి, టోకెన్ నెంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నెంబర్ తీసుకుని వాటిని తిరిగి ఇంటి వద్దకే వెళ్లి అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మైథిలి, జడ్పిటిసి మంజునాథ్, గ్రామ సర్పంచు పెరుగు తిమ్మరాజు, డిప్యూటీ తహశీల్దారు మహేశ్వర్‌రెడ్డి, ఈఓఆర్డి రఘురాంరావు, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, జూనియర్ అసిస్టెంట్ అన్వేష్, విఆర్ఓ వీరేష్, డిజిటల్‌అసిస్టెంట్ నాగరాజ్, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్పందించి చెలిమేపల్లిలో బోరుబాగు చేయించిన అధికారులు



బోరు బాగుచేయిస్తున్న అధికారులు

బ్రహ్మసముద్రం జూన్ 30 ప్రభాతవార్త, : మండలంలోని చెలిమేపల్లి గ్రామంలో గత నెలరోజులుగా తాగునీటి ఇబ్బందులు పట్టించుకోని అధికారులు అన్న వార్త కథనంకు స్పందించిన అధికారులు శనివారం అర్‌డబ్లూజేఈ సుబ్బరాయుడు బోరులోని మోటర్‌ను బాగుచేయించేందుకు మరమ్మత్తులు చేపట్టారు అధికారులు సకాలంలో స్పందించి ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు

## జగనన్న సురక్షద్వారా ప్రజలవద్దకే పాలన ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం జూన 30 ప్రభాత వార్త, : జగనన్న సురక్షద్వారా ప్రజల వద్దకే పాలన వ్యవస్థను ప్రజలవద్దకే తెచిచన ఘనత మన సీయం జగన్ తోనే సాధ్యంఅని ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వేపులపర్తి గ్రామ సచివాలయంలో జగన్‌అన్న సురక్ష కార్యక్రమంను నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్ట్ అధికారి మండల నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని సర్పంచ్ రంగప్ప అధ్యక్షతన జగన్‌అన్న ఎంతో ప్రతిస్టాత్మకంగా చేపట్టిన జగన్‌అన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపిపి మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువగా పాలన అందాలన్న లక్ష్యంలో చేపట్టిన కార్యక్రంను విజయవంతం చేయాలని అన్నారు ప్రతి అధికారి ప్రజల వద్దకేవెళ్ళి ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్‌లను అందించాలని అన్నారు వేపులపర్తి గ్రామంలో అవసరమైన 11 అంశాలపై 1052 అర్జీలను అక్కడికి అక్కడే పరిష్కరించి సర్టిఫికేట్‌లను అందించారు. ఈ కారయక్రమంలో తహశీల్దార్ బాలకిషన్, ఎంపిడీఓ దాసానాయక్,కన్వినర్ బసవరాజు అధికారులు పాల్గోన్నారు


## భుట్న తిమ్మరాజు కుమారుడు భుట్న శ్రీకాంత్ అనారోగ్యంతో మృతి



నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జులై 1 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధి లోని మారేంపల్లి లోని భుట్న తిమ్మరాజు కుమారుడు భుట్న శ్రీకాంత్ అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడంతో ఆయన మృతదేహానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు, నాయకులు పూలమాలలు వేసి నివాలులు అర్పించారు.

## నరేంద్ర మోదీ పరిపాలనపై కరపత్రాల పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 1 ప్రభాతవార్త : ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొమ్మిది ఏళ్ల సేవా సుపరిపాలన పేదల సంక్షేమం కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం పట్టణంలోని 52, 53 పోలింగ్ బూత్‌లలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోదీ చేసిన సంక్షేమం అభివృద్ధి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం అసెంబ్లీ కన్వీనర్ ముప్పూరి దేవరాజ్ కుందుర్పి మండల కన్వీనర్ కె.గంగాధర్, కళ్యాణ్ దుర్గం పట్టణ ప్రధాన కార్యదర్శి బోయ సుమన్ కార్యదర్శి జే.గణేష్, శివప్రసాద్, రాము తదతరులు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బుట్నా తిమ్మరాజుకు పుత్ర శోకం

కళ్యాణదుర్గం టౌన్, జులై 1 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం మాజీ సర్పంచు బుట్నా కృష్ణ మూర్తి కుమారుడు, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ బాధాకరం. లదలబుట్నా తిమ్మరాజు, కుమారుడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బుట్నా శ్రీకాంత్ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ శుక్రవారం బెంగుళూరులో మృతి చెందడం బాధాకరం అని ఈ రోజు వారి ఇంట్లో ఆ అబ్బాయి భౌతిక కాయానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, మాజీ సర్పంచు కరణం మల్లికార్జున బాబు, ప్రిన్సిపాల్ మల్లికర్జున, ఓబుళరాజు, భగవందాస్ తదితరులు సంతాపం ప్రకటించారు.

## ఎపిఐఐసి చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు



ఎపిఐఐసి చైర్మన్ మెట్టుగోవిందరెడ్డి

బొమ్మనహాళ్, జులై 1 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఏపి ఐఐసి చైర్మన్ మెట్టుగోవిందరెడ్డి అభిమానులు వారి జన్మదినం సందర్భంగా ఎల్‌బి నగర్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ ఆర్‌సిపి నాయకులు ముల్లంగి నారాయణా స్వామి మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజక వర్గంలో మెట్టు గోవిందరెడ్డి ప్రజాధరణ కలిగిన వ్యక్తి ఎలాంటి విభేధాలు లేని సహజ మాన వుడు ఎదిగిన కొద్ది ఒదిగున్నాడని అంతేకా కుండా ఎంతో మందికి రెడీ మెడ్ కర్మాగారంలో ఉపాధి కల్పించి వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడ్డాడని వారందరి చల్లని దీవెనలు ఆయనకు నిరంతరం ఉంటాయన్నారు. ఉచిత వివాహాలు, ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించిన ఘనత వారికే దక్కిందన్నారు. పార్టీలకు అతీతంగా ఎంతో మంది హృదయాల్లో గూడుకట్టుకున్న మచ్చలేనినాయకుడని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలోవారితోపాటు కువహల్లి ఎంపిటిసి వెంకటేషు లు, సిద్ధరాంపురం సర్పంచు ఆంజినేయులు, మాజీ ఎంపిపి లాలూసాబ్, గోవిందవాడ ఎల్.లోకేష్, కరుణప్పగౌడ్, ఖాసీం, మెట్టు హనుమంతరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి, వారితోపాటు అభిమానులు పాల్గొన్నారు.


## జగనన్న సురక్ష కార్యక్రమం



మాట్లాడుతున్న ఎంపిపి

బెలుగుప్ప, జులై 1 ప్రభాతవార్త : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం లో శనివారం రోజు జగనన్న సురక్ష అనే కార్యక్రమంపై గ్రామ సచివాలయం-2కు సంబంధించిన అధికారులు, వాలెంటీర్లు, ప్రజలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నోడల్ ఆఫీసర్ శంకరయ్య, ఎంపిపి పెద్దన్న ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహిస్తూ జగనన్న సురక్ష అనే కార్యక్రమానికి నెల రోజులు ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకోసం ఉచితంగా 11 సేవలను ఈ కార్యక్రమంలో అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ 11 సేవలు జనన, మరణ, కుల, ఆదాయ, వివాహ సర్టిఫికెట్లను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 123 మందికి ఎంపిపి అందజేసినట్లు తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ప్రతి ఒక్కరికీ ఈ నవరత్నాల పథకం ద్వారా అందరికీ లబ్ది చేకూరిందని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని సభా ముఖంగా సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాలీబాయి, ఉపసర్పంచు పాపన్న, తహశీల్దారు దాసరి ఓబులేసు, హౌసింగ్ ఏఈ శివారెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు తిమ్మారెడ్డి, కరుణాకర్, శ్రీనివాసులు, వైకాపా నాయకులు, గ్రామ సచివాలయ అధికారులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో భారీగా పట్టుబడిన నగదు



నగదు స్వాధీనం చేసుకున్న దృశ్యం

చిలమత్తూరు, జూలై 1 ప్రభాతవార్త : మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు సమీపంలోని ఎక్సైజ్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలో భారీగా నగదు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. సత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి ఆదేశాలమేరకు వాహనాలతనిఖీల్లోభాగంగా హిందూపురం డిఎస్‌పి కంజాక్షన్ పర్యవేక్షణలో హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, చిలమత్తూరు ఎస్ఐ శ్రీనివాసులు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా బెంగుళూరు వైపు నుండి వస్తున్న స్కార్పియో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో అనంతపురంజిల్లా ఆత్మకూరుగ్రామానికి చెందిన ధనుంజయరెడ్డి, ముత్యాలప్ప, ప్రదీప్‌కుమార్‌ల వద్ద ఎటువంటి సంబంధిత పత్రాలు లేని ఒక కోటి 15 లక్షల 48 వేల 500 రూపాయలను రెవెన్యూ సిబ్బంది సమక్షంలో ముందస్తు చర్యల నిమిత్తం స్వాధీనం చేసుకుని ఆ మొత్తాన్ని ఆదాయపన్నుశాఖ వారికి అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

లేపాక్షి, జూలై 1 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షి-1 గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. ఏపి ఎంఐపి పిడి, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష పథకాలను ప్రజలకు అందాయని ఇంకను లబ్ది పొందని వారు లేదా ప్రభుత్వ పరంగా అందాల్సిన సేవలను ఈ కార్యక్రమం ద్వారా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 906 అర్జీలను స్వీకరించి అందులో 600 అర్జీలను పరిష్కరించారు. అందులో ఆధార్ అప్‌డేట్ కోసం 42, సర్వీస్ రిక్వెస్ట్ కింద 183 వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఆదినారాయణ, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, హౌసింగ్ ఇఇ చంద్రమౌళి, తహశీల్దార్ బాబు, ఎంపిడిఒ నరసింహనాయుడు, వ్యవసాయాధికారి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమాన్ని విస్మరించిన జగన్

### - అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియచేసిన దళిత సంఘాలు



సిఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న దళిత సంఘం నాయకులు

పుట్టపర్తి టౌన్, జూన్ 1, ప్రభాతవార్త : దళితుల సంక్షేమాన్ని విస్మరించి, దళితుల పథకాలను రద్దు చేసి వారి జీవితాల్లో మబ్బులు తెచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ అని ఎస్సీ సెల్ నాయకులు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు సూచనల మేరకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముంజునాథ, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాజశేఖర్‌బాబు, బేకరీ గంగాధర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిసం రామాంజినేయులు, నియోజకవర్గ అధ్యక్షురాలు యశోధ, ప్రధాన కార్యదర్శి సన్నగాళ్ల గంగాద్రిల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిలో మీరు రాసిన రాజా ్యంగం అమలు కాలేదని రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందన్నారు. టిడిపి ప్రభుత్వంలో దళితుల సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను జగన్ రద్దు చేశాడన్నారు. దళితులుపైన భౌతికదాడులు, మహిళలపై మానభంగాలు పెరిగిపోయాయన్నారు. దళితులను ఇబ్బందులకు గురిచేసు ్తన్న జగన్ చర్యలను వారు తీవ్రంగా ఖండించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు రామాంజినేయులు, కేశగాల సీనా, సుబ్రహ్మణ్యం, సుబ్బరాయుడు, రామప్ప, నారేపల్లి చెనరాయుడు, పసల శ్రీరాములు, పెద్దన్న, మనోహర్‌మాల, రెడ్డెప్ప, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో.. ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు



సర్టిఫికెట్లను అబ్దిదారులకు అందిస్తున్న దృశ్యం

కంబదూరు, జూలై 01,ప్రభాతవార్త: ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకెళ్లడం జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమనీ వైకాపా నాయకులు పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం, అర్హులందరికీ వివధ పథకాల ద్వారా అబ్ది చేకూర్చే లక్ష్యంతో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి అనుసంధానంగా శనివారం కంబదూరు మండల కేంద్రంలోని సచివాలయం 1,2 పరిధిలో జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులను అధికారులు నిర్వహించారు. సచివాలయ పరిధిలో వంటీర్లు జూన్ 24వ తేది నుంచి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని సేకరించిన వ్యక్తిగత సమాచారం మేరకు జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులో ఎలాంటి సర్వీసు ఛార్జీలు లేకుండా ఉచితంగా 11 రకాల ప్రధాన ధృవీకరణ పత్రాలను మొత్తం కంబదూరు సచివాలయ పరిధిలో 350కి పైగా అర్హులైన లబ్ధిదారులకు అధికారులు,ప్రజా ప్రతినిధులు పంపిణీ చేశారు. జగనన్న సురక్ష ప్రత్యేక క్యాంపులు జూలై 1వ తేది నుంచి 31వ తేది వరకు మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో ఈ శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తహశీల్దార్ నయాజ్ ఆహ్మద్ తెలిపారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజట వద్దకే తీసుకెళ్లిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళాకారుల డైరెక్టర్ బాబురెడ్డి,ఎంపీపీ గోవిందు,జడ్పిటిసి గుద్దేళ్ళ నాగరాజు,సచివాలయ మండల కన్వీనర్ గంగాధర,రైతు ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప,ఎంపిటిసి మల్లేష్,సచివాలయ కన్వీనర్లు రామస్వామి,మీ సేవా కుమార్,కిరణ్,తహశీల్దార్ నయాజ్ ఆహ్మద్,ఎంపిడిఓ సుదాకర్ రాజు,డిటి గణేష్,సర్వేయర్ మనికాంత్,సెక్రటరీ అనురాధ,రాఘవేంద్ర, వీఆర్వోలు అజిత్,జయరామ్,డిజిటల్ అసిస్టెంట్ విశ్వనాథ్,కిషోర్,వెల్ఫేర్ అసిస్టెంట్ శవలింగప్ప,ప్రశాంతి,లబ్ధిదారులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 3న కంబదూరులో గురు సౌర్ణమి వేడుకలు

కంబదూరు,జూలై 01,ప్రభాతవార్త: కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయ సమీపంలో వెలసిన షిర్డి సాయిబాబా మందిరంలో ఈ నెల 3వ తేదిన సోమవారంరోజు ఏకాదశి గురుసౌర్ణమి మహోత్సవవేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు విజయలక్ష్మి రిటైర్డ్ టీచర్,చంద్రశేఖర్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులందరూ కూడా గురుసౌర్ణమి వేడుకలకు హాజరు కావాలని వారు కోరారు. ఈ వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేస్తున్నట్లు తెలియజేశారు. గురుసౌర్ణమి రోజున ఉదయం నుంచి బాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ఘనంగా మాజీ మంత్రి లక్ష్మీదేవమ్మ జయంతి

కంబదూరు,జూలై 01,ప్రభాతవార్త: దివంగత మాజీ మంత్రి సిడబ్ల్యూసి మెంబర్ లక్ష్మీదేవమ్మ జయంతి వేడుకలను కంబదూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెక్ పోస్టు సర్కిల్లో ఉన్న అమె విగ్రహానికి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పలువు నాయకులు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి కోరకు లక్ష్మీదేవమ్మ చేసిన సేవలు ఎనలేనివని వారు కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు చంద్ర,మల్లి రవి తదితరు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంపై గ్రామ సభలు



సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం

అమరావురం, జూలై 01,ప్రభాతవార్త: మండల పరధిలో ఆలదపల్లి గ్రామం నందు ఎంపిడిఓ ముని స్వామి ఆధ్వర్యంలో వి.అగ్రహారం నందు తహశీల్దార్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష పథకంపై గ్రామ సభలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,ఎంపిటిసి స్వారక్క నరసింహమూర్తి,సర్పంచ్ గారాజమ్మ ఈరన్న,ఎంపిటిసి కెంచప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు జగన్న సురక్ష పథకం కింద మంజూరైన వివిద సర్టిఫికెట్లను సంబంధిత అబ్దిదారులకు అందజేశారు. ఎంపీపీ,జడ్పిటిసిలు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరు పేదలకు అనేక సంక్షమ పథకాలను అందించి లబ్దిచేకూర్చరని జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలకు కావలసిన వివిధ సర్టిఫికెట్ల మంజూరుకు కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నరసింహమూర్తి మరియు ఎంపిడిఓ మునిస్వామి,తహశీల్దార్ రమేష్‌బాబులు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభలను ఏర్పాటు చేసి ప్రజలకు కావలసిన సర్టిఫికెటకలను అందజేయడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు,విఆర్వోలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్ ప్రభుకు ఘన సన్మానం

### - సేవలను కొనియాడిన గ్రామస్థులు, తోటి ఉపాధ్యాయులు



ప్రధానోపాధ్యాయుడు ఓ.కె.వెంకటేష్ ప్రభును సన్మానించిన దృశ్యం

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త : మండల పరిధిలోని బూదగవి గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ బదిలీ దర్గాహొన్నూరుకు బదిలీ అయిన ఒ.కె.వెంకటేష్ ప్రభు, చిన్నముష్టూరు, లత్తవరంకు బదిలీ అయిన ఉపాధ్యాయురాళ్లు గీతవాణి, గాయత్రిలను తోటి ఉపాధ్యాయలు, విద్యార్థులు, గ్రామస్థులు ఘన సన్మానించారు. స్థానిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువాకప్పి పూలమాలలతో సన్మానించి వారికి జ్ఞాపికలు అందజేసి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాయత్రి, సరస్వతి, గ్రామ పెద్దలు భీమేష్‌బాబు, శ్రీనివాసులు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త

ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. స్థానిక క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు విశ్రాంత ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వి.నారాయణస్వామి, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ ఎస్.మహమ్మద్ షఫీ, దంత వైద్యులు డాక్టర్ హర్షవర్ధన్‌లను శాలువాలుకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ సృష్టిలో కేవలం ఇద్దరికి మాత్రమే ప్రాణంపోసే శక్తి ఉందని ఒకరు జన్మనిచ్చే తల్లికాగా మరొకరు పునర్జన్మనిచ్చే వైద్యుడన్నారు. అందుకే వైద్యుడిని నారాయణుడితో పోలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యం.సి.జయకృష్ణ, కార్యదర్శి ఎం.సురేంద్ర, కోశాధికారి ఇ.శ్రీరాములు, సభ్యులు సప్తగిరి మల్లికార్జున, యం.విశ్వనాథ్, టి.గణేష్‌బాబు, రెడ్డిమాసి సత్యనారాయణ, సి.నాగేశ్వరరావు, కె.బాలచంద్ర, యం.సి.నాగభూషణ, బి.లక్ష్మినారాయణ, జి.కె.శ్రీధర్, జయప్రకాష్, బి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు సన్మానం



డాక్టర్ విజయబాబును సన్మానిస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

హిందూపురం టౌన్, జూలై 1 ప్రభాతవార్త : వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రముఖవైద్యుడు, వాసవిక్లబ్ మాజీ అధ్యక్షులు డాక్టర్ భూపాలం విజయబాబు, డాక్టర్ స్వరూప్, నాగేంద్రలను శనివారం వాసవిక్లబ్ సభ్యులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో కరోనా విపత్తు సమయంలో వైద్యులు అందించిన సేవలు అమోఘమని వైద్యులు తమ వృత్తి పరంగా ఎంతో మందికి మానవతాదృక్పథంతో సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార యక్రమంలో వైద్యులు, వాసవిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అన్ని పంటలకు బీమా వర్తింపజేయాలి..!

### - ఏడీఏ కార్యాలయం ముందు రైతు సంఘం ధర్నా



ఏడీఏ పద్మజకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త : ప్రభుత్వం అన్ని పంటలకు బీమా వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం శనివారం ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు ఎ.రంగారెడ్డి, బి.జ్ఞానమూర్తి, కె.సిద్ధప్ప, జి.శీనప్ప, కె.వెంకటేశులు, డి.వినోద్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ 2022 ఖరీఫ్ పంట కాలానికి సంబంధించి ప్రభుత్వం కేవలం చీని, పత్తి పంటలకు మాత్రమే వైఎస్సార్ ఉచిత బీమా వర్తింపజేయడంపై రైతు సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వరి, మిరప, మొక్కజొన్న రైతుల పంటలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని మండిపడ్డారు. నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేయని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం ఏడీఏ పద్మజకు వినతిపత్రం అందజేశారు.

## కెఎన్‌పల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం



లబ్దిదారునికి పత్రాలను అందిస్తున్న అధికారులు

గుడిబండ, జూలై 1 ప్రభాతవార్త : మండల పరిధిలోని కెఎన్‌వల్లిగ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిగతుర్పి, కెఎన్ పల్లి గ్రామ ప్రజలకు 11 రకాల సేవలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని, ఎంపిడిఓ రామారావు, తహశీల్దారు నాగభూషణ, డిప్యూటీ తహశీల్దారు రాంభూపాల్‌రెడ్డి, జడ్పిటిసి భూతరాజు, సర్పంచులు లక్ష్మీదేవికుమార్, శివరుద్రమ్మహనుమంతరాయప్ప, సచివాలయ కన్వీనర్ శివకుమార్, వడ్డేరప్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించండి

### - తేదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్



డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

గుడిబండ, జులై 1 ప్రభాత వార్త : మడకశిర నియోజకవర్గం లోని అమరాపురం, అగళి, రొళ్ల, గుడిబండ మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, జిల్లా అధికారులను కోరారు. జిల్లా డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలోని మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి సరైన బస్సు సౌకర్యం లేదని కావున మడకశిర నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యార్థం విరివిగా ఆర్టీసి బస్సు సౌకర్యం లేదని కావున మడకశిర నియోజకవర్గ ప్రజల రవాణా సౌకర్యార్థం విరివిగా ఆర్టీసి బస్సుల సౌకర్యం కల్పించాలని కోరుతూ పుట్టపర్తి ఆర్టీసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీరాములు, శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి రామాంజినేయులు, సుబ్రహ్మణ్యం, తెలుగు యువత అధ్యక్షులు ఆచారి పాళ్యం, కృష్ణమోహన్, కాంట్రాక్ట్ మంజునాథ్, ఐటిడిపి ఉపాధ్యక్షులు శ్రీకాంత్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్, మంజునాథ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం

### - ముఖ్య ఖాతాదారు పద్మావతికు ఘన సత్కారం



ముఖ్య ఖాతాదారు ఉపాధ్యాయురాలు పద్మావతిను సత్కరిస్తున్న బ్యాంక్ చీఫ్ మేనేజర్ కర్రి సుధాకర్ సిబ్బంది

ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త : భారతీయ స్టేట్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవం శనివారం పట్టణంలోని బ్యాంకు ప్రధాన బ్రాంచిలో అట్టహాసంగా జరిగింది. బ్యాంకు నూతన చీఫ్ మేనేజర్ కర్రి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బ్యాంకు ముఖ్య ఖాతాదారు ఉపాధ్యాయురాలైన పద్మావతిను శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ కర్రి సుధాకర్ మాట్లాడుతూ 1955 జూలై 1న భారతీయ స్టేట్ బ్యాంకు ఆవిర్భవించి నేడు దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకుగా కీర్తి గడించిందన్నారు. 1806లో బ్యాంక్ ఆఫ్ కలకత్త పేరుతో స్థాపించబడి ఆ తరువాత భారతీయ స్టేట్ బ్యాంకుగా రూపాంతరం చెందిందన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తున్న బ్యాంకు పట్ల కోట్లాది మంది సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డిప్యూటీ మేనేజర్ పరమేష్, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

## టిటిసి అభ్యర్థులకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సుల పరీక్షలు

కొత్తచెరువు, జులై 01, ప్రభాతవార్త : 2021 సంవత్సరం టిటిసి అభ్యర్థులకు డ్రాయింగ్, హ్యాండ్‌లూమ్ వీవింగ్, టైలరింగ్, హయ్యర్ గ్రేడ్‌లో టెక్నికల్ కోర్సుల పరీక్షలు రాయగల అభ్యర్థులు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కొత్తచెరువులో ఈ నెల 3వ తేదినుండి 6వ తేది వరకు పరీక్షలు నిర్వహించబడతాయని శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి రంగస్వామి తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మధ్యాహ్యాహ్నం 02:00 నుండి 4:00గంటల వరకు ఉంటాయన్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల యొక్క హాల్ టికెట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కార్యాలయం వెబ్‌సైట్ http://www.bse.ap.gov.in/ నందు అందుబాటులో ఉన్నాయని, డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

# 9న జనసేన జయబేరికి అంకురార్పణ..

- అన్యాయాన్ని ఎదిరిస్తాం.. జనవాణిని వినిపిస్తాం..
- జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టి.సి.వరుణ్



పోస్టర్లను విడుదల చేస్తున్న జనసేన పార్టీ నాయకులు

**అనంతపురం అర్బన్, జులై 1 ప్రభాతవార్త**

గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో అధికార వైసీపీ అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. జనసేన అధికారంలోకి వస్తే జరగబోయే మేలును వివరిస్తూ ఈ నెల 9వ తేది నుంచి జనసేన జయబేరి కార్యక్రమానికి అంకురార్పణ చేయనున్నట్లు జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ టిసి.వరుణ్ తెలిపారు. శనివారం జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరుణ్ మాట్లాడుతూ.. జనసేన జయభేరి కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 50 డివిజన్లు, నాలుగు పంచాయితీలలో విస్తృతంగా పర్యటిస్తామన్నారు. స్థానిక నాయకులను సమన్వయం చేసుకుని.. స్థానిక ప్రజలతో మమేకం అవడం ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు జయరాంరెడ్డి, అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుమ్మర నాగేంద్ర, కార్యదర్శిలు రాపా ధనుంజయ్, సంజీవ రాయుడు, కిరణ్‌కుమార్, విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, జయమ్మ, నగర ఉపాధ్యక్షులు సదానందం, గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి, ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రొళ్ల భాస్కర్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ బాషా, కార్యదర్శిలు జక్కిరెడ్డి పద్మావతి, సువర్ణమ్మ, లాల్‌స్వామి, మురలీ, విశ్వనాథ్, శేషాద్రి, సంపత్, వెంకటేష్, వెంకటరమణ, ఆకుల ప్రసాద్, ఆకుల అశోక్, వీరమహిళలు అనసూయ, నాయకులు హిద్దు, ఎస్‌కెయు రమణ, నవీన్, నౌషాద్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

# జగనన్న ఆణిముత్యాలకి ఎంపికైన విద్యార్థిని




అవార్డు అందుకుంటున్న కెజిబివి విద్యార్థిని

**శింగనమల, జులై 1 ప్రభాతవార్త**

జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి అవార్డుకు శింగనమల కెజిబివి జూనియర్ కళాశాల విద్యార్థిని ఎల్.నాగేశ్వరి ఎంపికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో కెఎస్ఆర్ కళాశాలలలో నిర్వహించిన కార్యక్రమంలో జగన్నన ఆణిముత్యాల అవార్డుల పంపిణీ కార్యక్రమంలో విద్యార్థిని అవార్డు అందుకుంది. ఎల్.నాగేశ్వరి ఎంపిసి గ్రూపులో 870/1000 మార్కులు సాధించి జిల్లా ఉన్నత అధికారుల చేతుల మీదుగా రూ.50వేల నగదు ప్రోత్సాహంతోపాటు విద్యార్థిని తల్లి దండ్రులను సన్మానించి అవార్డును అందించారు. కెజిబివి ప్రిన్సిపాల్ గీతారాణి మాట్లాడుతూ.. శింగనమల కెజిబివి పాఠశాలలో ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో సీట్లు ఇంకా ఖాళీగా ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్తులు కళాశాలలో చేరవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఝాన్సీ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ మంచిచేసేందుకే జగనన్న సురక్ష

- మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శ : ఎంపిపి యోగేశ్వరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి యోగేశ్వరి

**శింగనమల, జులై 1 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరికీ మంచి చేసేందుకే జగనన్న సురక్ష నిర్వహిస్తున్నట్లు ఎంపిపి యోగేశ్వరి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని లోలూరులో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి 11 రకాల ధృవీకరణ పత్రాలు అందించారు. అనంతరం ఎంపిపి యోగేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గతంలో జన్మభూమి కమిటీ దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని, కానీ నేడు వాలెంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా వారింటికే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం అర్హులందరికీ ధృవీకరణ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుధారాణి, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, వైఎస్ఆర్ మండల కన్వీనర్ నగేష్, ఎన్‌వి.నారాయణ, జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, గాండ్ల కార్పోరేషన్ డైరెక్టర్ నర్సయ్య, గ్రామ సర్పంచు సుహాసిని రామాంజినేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఓబుళపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



స్విమ్మింగ్ పోటలకు ఎంపికైన విద్యార్థులు

**అనంతపురం, జులై 1 ప్రభాతవార్త బ్యూరో**

ఈ నెల 8, 9 తేదీల్లో నరసరావుపేటలో జరగబోవు 8వ సబ్ జూనియర్, జూనియర్ ఆక్వాటిక్ అంతర్ జిల్లా ఛాంపియన్‌షిప్ పోటీలకు ఈ క్రింది స్విమ్మింగ్ క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగింది. గ్రూప్-2 బి.పురందేశ్వర రాజులు, ఎంఎస్ఎస్ జస్విన్, వై.మోహిత్ నాగసాయి, గ్రూప్-3 అభిషేక్, ప్రశాంతిలు ఎంపిక అయ్యారని జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ అధ్యక్షులు కామని రవిశేఖర్‌రెడ్డి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రమాదంలో మృతి చెందిన కార్తిక్

**కదిరి, జులై 1 ప్రభాతవార్త**

కదిరి మున్సిపల్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కార్తిక్ (28) మృతి చెందాడు. ఇందుకు సంబంధించి స్ధానికులు తెలిపిన వివరాల మేరకు కదిరి నుంచి పులివెందులకు వస్తున్న ఆర్టిసి బస్సు పాల ఆటోను ఢీ కొనడంతో కార్తిక్ అక్కడికక్కడే మృతి చెందాడు. కార్తిక్ నల్లచెరువు మండలం రాట్నాలపల్లి వాసిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

- గోడపత్రికలను విడుదల చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్



గోడపత్రికలను విడుదల చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

**అనంతపురం,జులై 1 ప్రభాతవార్త బ్యూరో**

సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచే రజక వృత్తి దారులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు పాలక ప్రభుత్వాలు సామాజిక భద్రతా చట్టాన్ని తీసుకురావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లాకేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, ఎపి చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు లింగమయ్య, ఇతర నాయకులతో కలిసి రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు లింగమయ్య ఇతర నాయకులతో కలిసి రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర సదస్సు గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. తమ వృత్తి నైపుణ్యంతో సమాజాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న రజకులు గ్రామీణ, పట్టణప్రాంతాల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారని వారికి అండగా ఉండాల్సిన బాధ్యత పాలక ప్రభుతత్వాలపై ఉందన్నారు. రజక వృత్తిదారులకు ప్రభుత్వాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు సహకరించక పోవడంతోనే వారు వృత్తిని వదిలి ఇతర పనుల వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, రాప్తాడు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, శింగనమల నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చెన్నప్ప యాదవ్, గొర్రెల, మేకల పెంపకదారులసంఘం రాష్ట్ర కన్వీనర్ పోతులయ్య, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి హరికృష్ణ, నాయకులు నాగప్ప, ధనుంజయ, రాజు, పెయింటర్ భూషణ, ఆదినారాయణ, పుట్లూరు సిపిఐ మండల కార్యదర్శిపెద్దయ్య, నాయకులు గోవిందరాజులు, ప్రసాద్‌గౌడ్ పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో పాల్గొన్న టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మి ప్రసాద్



టిడ్కో ఇళ్లను చూపుతున్న టీడీపీ నాయకులు

**అనంతపురం అర్బన్, జులై 1 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో జిల్లాలో శనివారం భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. ఉదయం నగరంలోని టిడ్కో ఇళ్ల వద్ద ఈ యాత్ర ప్రారంభమై నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హౌసింగ్‌బోర్డు ఫెర్రర్ విగ్రహం ఎన్టీఆర్ మార్గ్ గుత్తి రోడ్డు పీస్ మెమోరియల్ హాల్ కోర్టు రోడ్డులోని ఎన్టీఆర్ మ్యూజియం వరకు అట్టహాసంగాకొనసాగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. టిడ్కో ఇళ్లను ప్రజలకు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ బస్సు యాత్రలో డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మి ప్రసాద్, టిఎన్టఇయుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణం తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**రాప్తాడు, జులై 1 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడులో మిఠాయిగారి సిలార్‌సాహెబ్ అనే వృద్దునికి వైద్య ఖర్చుల నిమిత్తం 5వేలు ఆర్థిక సాయం అందించినట్లు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి తెలిపారు.

# భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో డేగల



బస్సు యాత్రలో పాల్గొన్న డేగల

**శింగనమల, జులై 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రలో శనివారం జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, మాజీమంత్రి పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ బస్సు యాత్రలో అనంతపుంర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి పాల్గొని టిడ్కో ఇళ్లు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం, ఎన్టీఆర్ క్యాంటీన్ వద్ద సెల్ఫీలు తీసుకుని గత తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. డేగలతోపాటు శింగనమల మండల నేతలు మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, నరేంద్రకుమార్, చెండ్రాయుడు, కోయగూర పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ గౌతమి



సమావేశంలో మాట్లడుతున్న జిల్లాకలెక్టర్ గౌతమి

**బుక్కరాయసముద్రం జులై 1 ప్రబాతవార్త**

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ పిలుపినిచ్చారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో సచివాలయం పరిదిలో జగనన్న సురక్ష కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం వారు మాట్లడుతు నేటినుంచి ఈనెల 24 వరకు జరుగు జగనన్న సురక్ష కార్యక్రమ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు అవసరమైన సర్టిఫికెట్లును ఉచితంగ పొందాలన్నారు.ఇందుకు వాటంటీర్లు,సచివాలయం సిబ్బంది సమన్మయంతో పనిచేయాలన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 సర్వీసులు ఉచితంగా పొందాలన్నారు.గతంలో ఇంటింట సర్వేచేపట్టినపుడు వచ్చిన సమస్యలకు అర్హులైన వారికి కలెక్టర్ చేతులమీదుగ పంపిణీచేశారు.అర్హత ఉండి ఏ పథకాలు రానివారిని గుర్తించి వారికి పథకాలు అందేలా చూడాలన్నారు.ప్రజల వినతులను సంతృప్తస్థాయిలో పరిష్కరించడం చేయాలన్నారు.వాలంటీర్లు వారికి కేటాయించిన కుటుంబాల నుంచి వినతులు సేకరించి అర్హలందరికి వివిద పథకాల ద్వారా లబ్ది చేకూర్చే లక్ష్యంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబందంగా చేపట్టిన జగనన్న సురక్ష ద్వారా సచివాలయాలవారీగా ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గం ప్రత్యేక అదికారి డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, వైసిపి మండల ఇన్‌చార్జి ఆలూరి రమణరెడ్డి,బుక్కరాయసముద్రం మేజర్ పంచాయితీ సర్పంచు పార్వతి,జడ్పిటీసీ నీలం భాస్కర్,ఎంపీపీ సునీత,మండల కన్వీనర్ నరేష్,జెసీఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి, ఎంపీటీసి2 కాలవ వెంకటలక్ష్మి,నాయకులు కాలవ నారాయణస్వామి,పురుషోత్తం,పూల నారాయణస్వామి,బుల్లేనారాయణస్వామి, ముసలన్న తోపాటు పలువురు నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# నాటా మహా సభల్లో పాల్గొన్న ఆలూరు సాంబశివారెడ్డి






ఆలూరు సాంబశివారెడ్డికి స్వాగతం పలుకుతున్న దృశ్యం, మహా సభల్లో దృశ్యం

**శింగనమల, జులై 1 ప్రభాతవార్త**

అమెరికాలోని డల్లాస్‌లో నార్త్ అమెరికన్ తెలుగు అసోషియేషన్ ఏర్పాటు చేసిన నాటా సభల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాటా నిర్వహకులు పూల బొకేతో ఆలూరు సాంబశివారెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం నాటా మహా సభల్లో ఆయన మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా సంస్కరణల్లో తీసుకొచ్చిన మార్పులను ఆయన వివరించారు.

# నేరేడు పండ్ల రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి



వి.శివారెడ్డి

**అనంతపురం, జులై 1 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా నేరేడు కాయలు 6 వేల ఎకరాల్లో అనంతపురం జిల్లాలో దాదాపు 2వేల ఎకరాల్లో అన్నమయ్య చిత్తూరు జిల్లాలో ప్రధానంగా ఈ పంట ఎక్కువగా పండిస్తున్నారు. ఔషధ గునాలు ఉన్నటువంటి ఈ కాయలు షుగర్, మూత్రపిండాల వ్యాధి నయం కావడానికి సహకరిస్తుందని చాలామంది ఆరోగ్యకరమైన ఈ కాయలను తింటున్నారు. అయితే ఈ సంవత్సరం వడగండ్ల వానలకు పంట నష్టం భారీగా జరిగింది. ప్రభుత్వం నేరేడు రైతుల గురించి పట్టించుకోలేదన్నారు. రైతులు కౌలుకు తీసుకునేటువంటి కౌలు రైతులు భారీగా నష్ట పోవడం జరిగిందన్నారు. మార్కెట్‌లో కెజీ 20 నుంచి 30 వరకు ధర పలికింది కాయలు పెరకడానికి 15 రూపాయలు కెజికి కమిషన్ 10 శాతం కమిషన్ 4 రూపాయలు ట్రాన్స్‌పోర్టు ఖర్చులు పెరగడం వల్ల పూర్తిగా నష్టపోయారన్నారు.

# వసతిగృహం ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

**పామిడి, జులై 01 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకూ విద్యనభ్యశిస్తున్న విద్యార్థులు వసతిగృహం ప్రవేశానికి ధరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ బాలుర వసతిగృహం వార్డెన్ ఆధినారాయణ శనివారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నిరుపేద విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సాంఘీక సంక్షేమశాఖ ద్వార విద్యార్థులకు అన్నివిధాల సౌకర్యాలను సమకూరుస్తూ వసతిగృహాలను నెలకొల్పటం జరిగిందన్నారు. బాలుర వసతిగృహం నందు ఖాలీలు ఉన్నాయని ప్రభుత్వ నిభందనల మేరకు 70 శాతం ఎస్సీలు, 12 శాతం ఏసిలు, 5 శాతం ఎస్టీలు, 9 శాతం బిసిలు, 4 శాతం ఓసిల సీట్లను భర్తీ చేయటం జరుగుతుందని తెలిపారు. వసతిగృహం నందు విద్యార్థులకు అన్నివిధాల సౌకర్యాలను కల్పిస్తూనే వారి వారి తరగతికి అనుగుణంగా నోటుపుస్తకాలను పంపిణీ చేసి ట్రంకుపెట్టె, 2 జతల దుస్తులు, 2 దుప్పట్లు, ప్లేటు, గ్లాసు, స్టడీ మెటీరియల్, మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తామని తెలియజేశారు. ప్రవేశ ధరఖాస్తు వసతిగృహం నందు ఉచితంగా లభిస్తుందని మండలంలోని వివిధ గ్రామాల (5 కిలోమీటర్లు దూరం) విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ ఆధినారాయణ కోరారు.

# జగనన్న మనందరినీ రక్షించుకుంటున్నారు




మాట్లాడుతున్న ఎమెల్యే ప్రకాష్‌రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...**అయితే వెళ్లిపోతారు. అప్పుడే ధర్మవరం కావాలి, పెనుకొండ కావాలని పక్క తొక్కలు తొక్కారు. నామీద ఓడిపోయినోడు ధర్మవరం పోయాడు, పరిటాల సునీత పెనుకొండ టికెట్ నాకు కావాలని అడుతోందన్నారు. అధికారం దిక్కులు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు ఎంపిడిఓ, ఈఓఆర్డి, హౌసింగ్ ఏఈ, మండల కన్వీనర్ రామకృష్ణరెడ్డి, ఎంపిపి, మజ్జిగ అంజలి, జడ్పిటిసి, మైలారం గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి రాములమ్మ, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, మండల నాయకులు, క నుముక్కల జయరాంరెడ్డి, రాజారెడ్డి, యాదింటి నరసింహారెడ్డి, ఎస్‌టిడి శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మందల నరసింహులు, మనేరు నరసింహులు, కార్యకర్తలు, గృహ సారధులు, వాలెంటీర్లు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా పామిడి వీరాంజనేయులు జన్మదినోత్సవ వేడుకలు



పామిడి వీరాంజనేయులును సన్మానిస్తున్న వైసీపీ శ్రేణులు

**పామిడి, జులై 01 ప్రభాతవార్త**

ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్, వైసీపీ జిల్లా నేత పామిడి వీరాంజనేయులు జన్మదినోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఆపార్టీ శ్రేణుల మధ్య ఘనంగా జరిగాయి. పామిడి వీరాంజనేయులు ఇంటికి చేరుకున్న పట్టణ ప్రముఖులు, ఆపార్టీ శ్రేణులు ఆయనను ఘనంగా సన్మానించిన జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేసి సంబరాలను జరుపుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా ఉంటున్న పామిడి వీరాంజనేయులు రాజకీయాల్లో అపార అనుభవాన్ని ఘడించి ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుని తనదైన శైలిలో ముందుకెళ్తున్నారని తెలిపారు. ఏడిసిసి బ్యాంకు చైర్మెన్‌గా బ్యాంకు పురోగాభివృద్ధికి పాటుపడిన పామిడి వీరాంజనేయులు జిల్లా అభివృద్ధి, ప్రజాసంక్షేమం, పార్టీ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తక్షణం స్పందిస్తూ వారికి అండగా ఉంటున్న పామిడి వీరాంజనేయులు రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని దేవుణ్ణి మనస్పూర్తిగా వేడుకుంటున్నట్టు ఆపార్టీ శ్రేణులు వెల్లడించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన పామిడి వీరాంజనేయులు భవిష్యత్తు వైసీపీదే అని రాబోవు ఎన్నికల్లో పార్టీ విజయం సాధించి జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వైసీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు

- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి



మహిళకు మంజూరైన ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ భోగాతి.

**పామిడి, జులై 01 ప్రభాతవార్త**

ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ అమలు చేస్తున్న పథకాలన్నింటినీ ప్రజల వద్దకే చేరవేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి కొనియాడారు. మండల పరిదిలోని రామరాజుపల్లి గ్రామంలో శనివారం సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం స్థానిక సర్పంచు ముత్యాలురెడ్డి అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూనే అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతను అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలను అమలు చేసి ప్రభుత్వం వారికి లబ్దిని చేకూర్చిందని ఈక్రమంలో అర్హులైన వారికి వేర్వేరు కారణాలతో లబ్ది చేకూరని వారికి కూడా సంక్షేమ పథకాల ఫలాలను అందించాలన్న ఉద్దేశ్యంతో జగనన్న సురక్ష ద్వార ప్రతి ఇంటికెళ్ళి లబ్దిని చేకూర్చి జనన, మరణ, కుల, ఆధాయ, సిసిఆర్‌సి కార్డులు, రేషన్ కార్డులు వంటి 11 రకాల సర్వీసులను ఎలాంటి ఫీజు లేకుండానే ఉచితంగా అందించటానికి చర్యలు చేపడుతుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అప్పాజీ, ఎంపీడీఓ ప్రభాకర్, తహాశీల్దార్ సునీతాబాయి, ఈఓఆర్‌డి శశికళ, ఆర్ఐ క్రాంతికుమార్, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి భర్త వైసీపీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, నాయకులు జోజోడే కుమార్, నీలూరు హరినాథ్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొనా న్నరు.

# జగనన్న ప్రజల పక్షపాతి

-జిల్లా పరిషత్ వైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ

**నార్పల రూరల్, జులై 1 ప్రభాతవార్త**



పత్రాలను అందచేస్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రజల పక్షపాతి అని జిల్లా పరిషత్ వైస్‌చైర్ పర్సన్ వేదాంతం నాగ రత్నమ్మ పేర్కొన్నారు. మండలంలోని బండ్లపల్లి, చామలూరు గ్రామాల్లో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె వ ు ఖ్య అ తి ది: ంా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష అనేది ప్రజలందరి బాగోగుల కోసం తీసుకున్న బృహత్తరమైన కార్యక్రమన్నారు. మన జీవితాలను సమాజాన్ని మార్చేందుకు జగనన్న సురక్ష అనేది మనకు చాలా ఉపయోగపడుతుందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత రాజగోపాల్, ఎంపిటిసి శంకర్‌యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ మహమ్మద్‌రఫి, ఎంపిడిఒ దివాకర్, ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహ, మండల విద్యాధికారి కృష్ణయ్య, డిప్యూటి తహశీల్దార్ సురేష్‌బాబు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాముకు ఉత్తమ 108 పైలెట్‌గా అవార్డు



అవార్డును అందజేస్తున్న దృశ్యం

**రాప్తాడు, జులై 1 ప్రభాతవార్త**

108 అరబిందో మెడికల్ సర్వీసుల్లో విధులు నిర్వహిస్తున్న 108 పైలెట్ మండల పరిధిలోని రామినేపల్లి గ్రామానికి చెందిన రాము, శనివారం 108 ఉత్తమ పైలెట్‌గా అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి యుగంధర్ చేతులు మీదుగా అవార్డును అందుకున్నాడు. ఈ సందర్భంగా పైలెట్ రాము మాట్లాడుతూ.. అరవిందో మెడికల్ సర్వీసెస్ మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 108 వార్షికోత్సవాలు జరుపుకోవడం జరిగిందన్నారు. బెస్ట్ పైలెట్‌గా అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని రాము తెలిపారు. అధికారులు అందరికీ కృతజ్ఞతలు తెలిజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ సంజీవరెడ్డి, సూపర్‌వైజర్ కొండారెడ్డి, సూపర్‌వైజర్ నాయుడు తదతరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SHAIK MASTHAN VALI s/o Shaik Sahib, residing at D.No: 6/291-4, Vidyanagar Road no: 2, Guntakal, Anantapuramu (Dist) A.p 515801. In my passport bearing no X9560539 my wife name was wrongly entered as Zulekha Bee Shaik instead of Zulekha Bee as per Aadhar vide affidavit dated 28-06-2023.sworn before P. Babu, Advacate, Notary Guntakal.

04ATP13_04ATP13.qxd 01-07-2023 PM 10:37 Page 1



# ప్రజల ఇంటి వద్దకే పాలన..

**- అర్హులందరికీ సంక్షేమమే సీఎం జగన్ ధ్యేయం.. - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ**

**- పారదర్శక పాలనకు నిదర్శనంగా జగనన్న ప్రభుత్వం - ఎమ్మెల్సీ మంగమ్మ**



సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**పెనుకొండ, జూన్ 1 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ఇప్పటి వరకు 99 శాతం మంది అర్హులందరికీ అందజేసి, అర్హత ఉండి సాంకేతిక కారణాలతో మిగిలిపోయిన లబ్ధిదారులకు కూడా సంక్షేమ ఫలాలు అందించి 100 శాతం సంక్షేమం అందించాలనే దిశగా జగనన్న ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం శనివారం పెనుకొండ నగర పంచాయితీ, మండలంలోని మునిమడుగుల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న చిన్న సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే.. వారికి లబ్ధి చేకూర్చడం, ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు, వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న సురక్ష పథకాలన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భ్రావించి, సీఎం జగన్ మోహన్‌రెడ్డి, దేశచరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేసి.. అక్కడే ప్రజల సమస్యకు పరిష్కారం చూపుతూ..అర్హులైన వారికి పథకాలు వచ్చేలా సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కారం చూపుతున్నామన్నారు. అవసరమైన వారికి ఉచితంగా సర్టిఫికెట్లను అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

**పారదర్శక పాలనకు నిదర్శనంగా జగనన్న ప్రభుత్వం : ఎమ్మెల్సీ మంగమ్మ** : సక్షేమ పథకాల అమలులో పార్టీ కులం, మతం, ప్రాంతం చూడకుండా.. అర్హతే ప్రామాణికంగా ఉందని ఎమ్మెల్సీ మంగమ్మ తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో దాదాపు 2.16 లక్షల మంది వాలెంటీర్లు, 1.5 లక్షల మంది సచివాలయ సిబ్బంది మండల అధికారులు, జిల్లా అధికారులు పాల్గొంటున్నారని ఆమె పేర్కొన్నారు. జగనన్న సురక్ష పథకాన్ని జులై నెలలో ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశ ం. ఈ నెలలోనే విద్యార్థులు కళాశాలలకు వెళ్తారు కాబట్టి వారికి కావాల్సిన సర్టిఫికెట్లను ముందుగానే ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతోఆపటు సంక్షేమ పథకాలు కూడా అగస్టు నుంచే పథకాల క్యాలెండర్ అమలవుతుంది. అందుకని ఈ నెలలో పథకాలకు లింక్ చేయాల్సిన సర్టిఫికెట్లను ప్రభుత్వం అందిస్తోంది అని ఎమ్మెల్సీ వివరించారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీ సిఫార్సులు, టీడీపీ నాయకులు సూచనల మేరకు పథకాలు ఇచ్చే వారిని, సీఎం జగన్ నాయకత్వంలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. ఇప్పటికే వాలెంటీర్లు అందరూ ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారని, ఇక వారి సచివాలయ పరిధిలో క్యాంపులు పెట్టి వాటిని పరిష్కరిస్తారని ఎమ్మెల్సీ చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిడిఓ శివశంకరప్ప, తహశీల్దారు స్వర్ణలత, సర్పంచు అశ్వర్థనారాయణ, నాయకులు మునిమడుగు శ్రీనివాసులు, రామ్మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం - ఎమ్మెల్యే



జగనన్న సురక్ష కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, జులై 1 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుల 1, 2, 3వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగనన్న సురక్ష కార్యక్రమం ఈ నెల 30వ తేది వరకు ఆయా సచివాలయాల పరిధిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. వాలెంటీర్లు ప్రతి గడపను సందర్శించి సర్వే నిర్వహిస్తారని ప్రభుత్వం 11 రకాలైనటువంటి సేవలను అందజేస్తారన్నారు. గతంలో మాదిరి ప్రభుత్వ సేవల కోసం ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండదన్నారు. అర్హత ఉంటే నేరుగా ప్రజలకు కావాల్సిన సేవలతోపాటు సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలిపారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి కృషి చేయండి- ఎమ్మెల్యే



వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి నివాళర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

**నల్లమాడ జూలై 01 ప్రభాతవార్త,**

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్ సీపీ అనుబంధ సంఘాల నాయకులు క్షేత్రస్థాయిలో వైఎస్సార్ సీపీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండ కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సిపి యూత్ విభాగం అధ్యక్షునిగా ఇటీవల నియమించబడిన కోనపల్లి నరసిహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యేకు భారీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ కూడలీలో జరిగిన సన్మాన కార్యక్రమంలో కోనపల్లి నరసింహారెడ్డితో పాటు మరికొందరు నాయకులు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి దుశ్శాలువా,పూల మాలలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే అనుబంధ సంఘాల కమిటీలను దుశ్శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఎమ్మెల్మే మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక స్థానాలు సాధించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిని చేసుకోవడమేలక్ష్యం పార్టీ అనుబంధ సంఘాలు పని చేయాలని సూచించారు. వైఎస్సార్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారికి సూచించారు. అనంతరం యూత్ విభాగం అధ్యక్షుడు కోనపల్లి నరసిహారెడ్డిని నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈపదవికి ఎంపికచేసిన ఎమ్మెల్యేకుకృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యేదుద్దుకుంటశ్రీధర్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పొరకల రమణ, మండల కన్వీనర్ కుళ్ళాయ్‌నాయక్, మాజీకన్వీనర్ రామాంజినేయులు, దుద్దుకుంట వెంకటరెడ్డి, ఆర్‌పీ రెడ్డి, కదిరిసాని ప్రకాష్, గణేష్, రవిచంద్రారెడ్డి, షంషీర్, చిన్నాదేవి, పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ భీమా.. రూ.5 లక్షల నగదు అందజేసిన ఎమ్మెల్యే అనంత



వైఎస్ఆర్ భీమా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, జులై 1 ప్రభాతవార్త**

ప్రమాద వశాత్తు మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షల వైఎస్ఆర్ భీమాను అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. నగరంలోని అరుణోదయ కాలనీకిచెందిన సిద్దయ్య గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రామదంలో మృతి చెందారు. మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా ద్వారా రూ.5 లక్షల సాయం అందింది. శనివారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా బాధితుల కుటుంబానికి రూ.5లక్షల నగదును అందించారు. ప్రమాదానికి గల కారణాలను వారిని అడిగి తెలుసుకుని, అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. ప్రమాద వశాత్తు మృతిచెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమా పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ గురుశేఖర్‌బాబు, సచివాలయ సిబ్బంది కిషోర్, కృష్ణ, శంకర్‌రెడ్డి, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహా నిర్మాణాలను వేగవతం చేసేందుకు చర్యలు తీసుకోవాలి

**- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**ఓబుళదేవరచెరువు, జూన్ 1, ప్రభాతవార్త :**

లబ్ధిదారులకు అనునిత్యం అందుబాటులో ఉండి గృహనిర్మాణాలను వేగవంతం చేసేందుకు ఆ శాఖాధికారులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సూచించారు. స్థానిక ఎంపిడిఓ సమావేశ భవనంలో శనివారం గృహనిర్మాణ శాఖ డీఈ షామీర్‌బాష, ఏఈ హరిప్రకాష్‌రెడ్డి ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికి ఇల్లు కార్యక్రమం క్రింద మండలానికి దాదాపు 5 వేల ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే క్షేత్ర స్థాయిలో కొంత మంది లబ్ధిదారులు మాత్రమే ఇంటి నిర్మాణాలు పూర్తి చేయడంపై ఎదరవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేవలం హౌసింగ్ అధికారులు ఆలసత్వం కారణంగా ఇంటి నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. ఇంటి నిర్మాణాల కారణంగా టెక్నికల్, ఇతర సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముందుగా ఓడీచెరువు సచివాలయంలో జగనన్న సురక్ష పథకం ప్రారంభించి సచివాలయ పరిధిలోని ప్రజలకు సర్టిఫికెట్‌లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ వరలక్ష్మి, తహశీల్దార్ రామనాథరెడ్డి, ఎంపిపి తుమ్మల పర్వీన్‌భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు కోళ్ల క్రిష్టారెడ్డి, మద్దె రాజునాయుడు, నాయకులు తుమ్మల షామీర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన కలెక్టర్



జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

**రొద్దం,జూలై 01,ప్రభాతవార్త:**

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా దోడగట్ట గ్రామంలో కలెక్టర్ అరుణ్ బాబు హాజరైనారు.ఈ సందర్భంగా కలెక్టర్ అరుణ్ బాబు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు,సచివాలయ సిబ్బందికి,గ్రామస్తులకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఈ యాగ్రామాల ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం గురించి అవగాహన కల్పించాలని,ఈ కార్యక్రమంలో వివిధ రకాల సర్టిఫికెట్లను ఉచితంగా సచివాలయాల్లో అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ఏవరైనా లంచాలు అడిగిని,ఇబ్బంది పెట్టినా పైఅధికారులకు వెంటనే తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్తీక్,డిఆర్‌డిఏ స్పేషల్ ఆఫీషర్ నరసయ్య,నోడల్ ఆఫిషర్ శివారెడ్డి,తహశీల్దార్ అనంతచారి,ఎంపిడిఓ రాబర్ట్ విల్‌సన్,సర్పంచ్ బాలాజీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకం ద్వారా లబ్దిపొందండి

**- ఎంపి పిడి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిలు**



లబ్దిదారులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం దృశ్యం

**గుంతకల్లు, జూలై 01 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధిని కాంక్షిస్తూ చేపట్టిన నవరత్నాలు పథకాల అమలులో భాగంగా ప్రస్తుతం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " జగనన్న సురక్ష పథకం " ద్వారా ప్రజలు లబ్ధిపొందాలని ఎంపి పిడి రంగయ్య, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, ఆర్‌డిఓ రవీంద్ర తదితరులు పిలుపునిచ్చారు. శనివారం గుంతకల్లు పట్టణంలోని 25వ వార్డులోని సచివాలయంలోను, మండలపరిధిలోని కసాపురం గ్రామంలోని సచివాలయంలో " జగనన్న సురక్ష పథకం "ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు 11 రకముల సర్టిఫికెట్లను వారు ఆయా లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధియే ధ్యేయంగా వైకాపా పాలన సాగుతుందని, ముఖ్యమంత్రిగా జగన్ ప్రతి ఒక్క లబ్ధిదారుడికి లబ్ధి చేకూరేలా అనేకంగా నవరత్నాలు పథకాలతో ఆదుకుంటున్నారన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని, జగన్‌కు అండగా నిలిచి రాబోవు ఎన్నికల సమరంలో వైకాపా ప్రభుత్వంకు మద్దతునిచ్చి మరోమారు ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. తదుపరి కసాపురం గ్రామ సచివాలయంలో పార్టీ అభిమానులుతో పాటు ప్రజానీకం జగన్ చిత్రపటం ఏర్పాటుతో పాలతో అభిషేకం నిర్వహించి తమ అభిమానంను చాటుకున్నారు. ఇదిలా ఉండగా ఎంపి, ఎమ్మెల్యే తదితరులు సంయుక్తంగా పట్టణంలోని మైనార్టీ ఉమెన్ హాస్టల్‌ను సందర్శించారు. అలాగే బీరప్పస్వామి ఆలయంలో ఓ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈక్రమంలోనే వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కాంక్షిస్తూ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాశీ క్షేత్ర సందర్శనం వరకు పాతగుంతకల్లు ప్రాంతంకు చెందిన వాల్మీకి శివ చేపట్టిన పాదయాత్రకు వారు సంఘీభావం ప్రకటించారు. జగనన్న సురక్ష పథకం కార్యక్రమం ప్రారంభోత్సవంలో జిల్లా డిటి సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్.మధుసుదన్‌రావు, తహశీల్దార్ బి.రాము, జెడ్‌పిటిసి, ఎంపిపి, కసాపురం గ్రామ సర్పంచు తదితర పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. గుంతకల్లు పట్టణ సచివాలయంలో మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున, మెప్మా ప్రాజెక్ట్ అధికారి మోహన్, మున్సిపల్ ఛైర్మెన్ ఎన్.భవాని, వైస్‌ఛైర్మెన్ మైమూన్,మాజీ ఛైర్మెన్లు ఎన్.రామలింగప్ప, జె.రామాంజినేయులులతో పాటు పలువులు కౌని ్సలర్లు, పార్టీ శ్రేణులు, ఆయా సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ముఖ్య మంత్రి జగన్ చిత్రపటంకు పాలతో అభిషేకం దృశ్యం

# గ్రామాల అభివృద్ధికి పెట్టపీట వేస్తున్న వైసీపీ ప్రభుత్వం..!

**- అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**- రాకెట్ల తండా గ్రామంలో రూ.8 లక్షల ఎంపీ లాడ్స్‌తో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ**



సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జూలై 1 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని అనంతపురం పార్లమెంటుసభ్యుడుతలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల తండాగ్రామంలో 8 లక్షల రూపాయల ఎంపీలాడ్స్‌తో సిమెంటురోడ్డు నిర్మాణానికి వారు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి భూమిపూజచేసి జేసీబీతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ తలారిరంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్ళుగా రాష్ట్రంలో జగన్‌పాలన కొనసాగుతోందని ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలు 99శాతం నెరవేర్చి సరికొత్త చరిత్రను లిఖించారన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలపడానికి జగన్ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.శివమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీలు వై.శ్రీనాధ్‌రెడ్డి, యం.నరసింహులు, కమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజోనాథ్, కె.గోవిందు, జోగి వెంకటేశులు, మోపిడి లత్తవరం సర్పంచులు సిద్దప్ప, వంశీకృష్ణ, ఉరవకొండ జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, నాయకులు దయ్యాల నాగరాజు, శ్రీనివాసులు, శీనానాయక్ చంద్రనాయక్, హోసూరునాయక్, ఓంప్రకాష్, రామన్న, మధు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి**



ప్రజలకు కావాల్సిన ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే



జగనన్న సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**నంబులపూలకుంట, జూలై 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మర్రికొమ్మదిన్నె గ్రామ సచివాలయం, గాండ్లపెంట మండలం గొడ్డువెలగల గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార ్యక్రమాన్ని చేపట్టారని, ఈ కార్యక్రమంలో జూలై 1 నుండి ప్రారంభమై జూలై చివరి వరకు కొనసాగుతుందన్నారు. మండలంలోని ప్రతి సచివాలయ పరిధిలో ఇప్పటికే నిర్ణయించుకున్న ఒకరోజు నాడు ఆయా మండల అధికారులు సచివాలయంలో అందుబాటులో ఉండి ప్రజలకు ప్రభుత్వం నుండి అందజేస్తున్న సంక్షేమ పథకాలు అలాగే 11 రకాలైటువంటి జనన ధృవీకరణ పత్రం, ఆదాయ, కుల, మరణ ధృవీకరణపత్రం మొదలగు సర్వీసులను ప్రజల వద్దకే వచ్చి ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతి మండల పరిధిలో ఇప్పటికీ నిర్ణయించుకున్న తేది నాడు ఆయా సచివాలయాలలో ప్రభుత్వం అధికారులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు మరియు వాలంటీర్‌లు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వ సేవల కోసం మండల కార్యాలయాల చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఉండేదని, ఆ విధానానికి పూర్తిగా స్వస్తి చెపతూ నేడు ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, జెడ్పిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచులు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు,కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యం

**- గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల,ఎమ్మెల్సీ మంగమ్మ**



గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ



ఎమ్మెల్యే,ఎమ్మెల్సీలను గజమాలతో సత్కరిస్తున్న గ్రామస్తులు

**గోరంట్ల,జూలై 01,ప్రభాతవార్త:**

ప్రజలకు సంక్షేమ పథకాలు అందిచడమే లక్ష్యంగా ప్రభుత ్వం పని చేస్తోందని ఎమ్మెల్యే శంకర నారాయణ,ఎమ్మెల్సీ మంగమ్మలు పేర్కొన్నారు.మండల పరిధిలోని వానవోలు గ్రామ సంచాయతీ గుంటిపల్లి,కొలిమిపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే,ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తోలుత గజ మాలలతో,దుశ్శాలవాలలతో ఎమ్మెల్యే మాలగుండ్లను ఉప సర్పంచ్ బుల్లేట్ బాబు,సర్పంచ్ శ్రీరాములు, సింగిల్‌విండో అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్,ఎంపిటిసి హరినాథ్‌ల ఆధ్వర్యంలె ఘనంగా సన్మానిస్తూ స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడప గడపకు వెళ్లి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి కుల మత పార్టీలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి వివరిస్తూ,ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా,ఏ కారణాల చేత అందలేదో అడిగి అక్కడికి అక్కడే అధికారులతో చర్చించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర నారాయణ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్య మంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పారదర్శకంగా అమలు చేస్తున్నారని,జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా లబ్ధిచేకూరాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని, ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం మనపై ఉందని, అందుకే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించి 175కి 175 జగనన్నకు కానుకగా ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరా రు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీలామూర్తి,మండల కన్వీనర్ లక్ష్మి నరసప్ప,సెంట్రల్ బ్యాక్ డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి,వైస్ ఎంపీపీ నాగభూషన్‌రెడ్డి,ఎసిఎస్జీఓఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి,మండల అధికారులు,సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి(సమర),లక్ష్మిరెడ్డి, పతి,ఓబులరెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, ఓబులరెడ్డి, సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


**హిందూపురం పురపాలక సంఘం**

**"ఇ" ప్రొక్యూర్‌మెంట్**

టెండరు నోటీసు నెం. 257-261/HDP/GGMP/15FC/2023-24/TO DT:30-06-2023

| పని పేరు | పనుల సంఖ్య | అంచనా మొత్తం |
|---|---|---|
| 1. గడప గడప | 4 నెం | రూ॥ 49.50 లక్షలు |
| 2. 15వ ఆర్థిక సంఘం నిధులు | 1 నెం | రూ॥ 20.23 లక్షలు |

ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది : 01-07-2023 ఉ॥ 11.00 గం॥లకు

ఆన్‌లైన్‌లో షెడ్యులు డౌన్‌లోడింగ్ చివరి తేది : 10-07-2023 సా॥ 03.30 గం॥లకు

బిడ్ తెరిచే తేది : 10-07-2023 సా॥ 04.00 గం॥లకు

గమనిక : ఎగ్జిక్యూటివ్ అథారిటి వారి ఆదేశాల ప్రకారం ఏవేని మార్పులు చేసిన "ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో తెలుసుకోగలరు. తదుపరి వివరములకు "ఇ"ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా : కమిషనరు, హిందూపురం పురపాలక సంఘం, ఫోన్ నెం : 9849908158

సం /- కమిషనరు హిందూపురం పురపాలక సంఘం.